# వరంగల్ వాయిస్
*Evening Daily*

సంపుటి : 04 | సంచిక : 92
పేజీలు : 08 | వెల: రూ.5/-

శుక్రవారం
డిసెంబర్ 27, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## తిరుపతిలో తెలంగాణ భక్తులకు అసౌకర్యం

- ఏపీ ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నా
- మీడియాతో దేవాదాయ శాఖ మంత్రి
- శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కొండా సురేఖ

8లో..



## కారణజన్ముడు "మాచన రఘునందన్"

- 20 ఏళ్లుగా పొగాకు నియంత్రణ పోరాటం
- అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు
- సమాజ హితమే ఆయన లక్ష్యం

7లో..




8లో..

## రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- నెలవారీ సమీక్షలో భాగంగా ఆదేశాలు



8లో..

## సమగ్ర సమాచారం సేకరించండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- 29వ డివిజన్ లో ఇందిరమ్మ ఇంటి సర్వే తీరు పరిశీలన




2లో..

## కమ్యూనిస్టుల పునరేకీకరణ.. తక్షణావసరం

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండలో శత వసంతాల భారీ ప్రదర్శన

వివరాలు 2లో..




# గొట్టంగాళ్ల.. సెటిల్‌మెంట్

- కొండాతో కానిది మాతో అవుతుంది
- మురళన్నకు మేము ఎంత చెప్తే అంత
- ఏ పత్రికలో రాకుండా చూసుకుంటాం
- ఛానళ్లైతే మా చేతిలో పనే
- మమ్మల్ని కాదని ఎవడూ రాయడు
- చిన్నా, చితకా పత్రికలు, యూట్యూబ్ వాళ్లతో అయ్యేదేం లేదు
- హంటర్ రోడ్డులోని జనతా సేల్ లో డీల్
- నమ:శివాయను నాకేసిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు

మురళన్నకు మేము ఎంత చెప్తే అంత..ఆయనతో కానిదాన్నికూడా మేము సెటిల్ చేస్తాం.. ఛానళ్లన్నీ మా చేతిలోనే ఉన్నాయి.. అదే విధంగా ఏ పత్రికలో కూడా రాకుండా చూసుకుంటాం.. మమ్మల్ని కాదని ఎవడూ చిన్నవార్త కూడా రాయడు.. చిన్నా, చితకా పత్రికలు, యూట్యూబ్ వాళ్లతో అయ్యేదేం లేదు అంటూ ఆరుగురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు 'కాసం' అధినేత నమ:శివాయతో రహస్య ఒప్పందం చేసుకున్నారు. ఆజంజాహి కార్మిక భవన్ కు చెందిన కోట్ల రూపాయల విలువ చేసే 1,450 గజాల భూమిపై మేము స్కోలింగ్ వేస్తే ప్రింట్ మీడియా వారు వెంబడి పడతారు అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. వాళ్లు మిమ్ములను పీక్కు తింటారు. అలా కాకుండా అన్నీ మేమే చూసుకుంటాం అంటూ హామీ ఇచ్చారు. హంటర్ రోడ్డులోని జనతా సేల్ దీనికి వేదికగా మారింది. సీసీ కెమెరాల నిఘా ఉంటుదన్న భయం ఏమాత్రం లేకుండా మిట్ట మధ్యాహ్నం నిస్సిగ్గుగా బట్టల దుకాణానికి వెళ్లి మరీ డీల్ కుదర్చుకున్నారు. అడ్వాన్స్ గా పెద్దమొత్తంలోనే దండుకున్నారు. అయితే కేఎంతో కానిది వీరితో అవుతుందని కాసం నమ:శివాయ నమ్మడం అతని అవివేకానికి నిదర్శనం అన్న ప్రచారం సాగుతోంది.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

# గొట్టంగాళ్ల సెటిల్ మెంట్

- కొండాతో కానిది మాతో అవుతుంది
- మురళన్నకు మేము ఎంత చెప్తే అంత
- ఏ పత్రికలో రాకుండా చూసుకుంటాం
- ఛానళ్లైతే మా చేతిలో పనే
- మమ్మల్ని కాదని ఎవడూ రాయడు
- చిన్నా, చితకా పత్రికలు, యూట్యూబ్ వాళ్లతో అయ్యేదేం లేదు
- హంటర్ రోడ్డులోని జనతా సేల్ లో డీల్
- నమశ్శివాయను నాకేసిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు



**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** వరంగల్ లోని ఆజంజాహి మిల్లు కార్మికులకోసం 75 ఏండ్ల క్రితం నిర్మించిన కార్మిక భవన్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. కోట్ల రూపాయల విలువ చేసే 1,450 గజాల భూమిలో వస్త్ర వ్యాపారి కాసం నమశ్శివాయ ప్రైవేట్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ఆజంజాహి మిల్లు కార్మికుల సహాయార్థం ఎప్పుడో నిర్మించిన భవనాన్ని కూల్చి వేసి భూమిని చదును చేశారు.




దీంతో కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు భగ్గుమన్నాయి. కార్మికులకు అండగా నిలిచి పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన అధికారులే తమ విధులను మరచి విలువైన స్థలంలో ఉన్న కార్మిక భవనాన్ని కూల్చినా స్పందించకపోవడంపై మండిపడ్డారు. కార్మికుల భూమిలో ప్రైవేట్ కాంప్లెక్స్ కడితే ఊరుకునేది లేదంటూ అల్టిమేటం జారీ చేశారు. ప్రెస్ మీట్ లు పెట్టి కార్మికులకు అండగా ఉంటామంటూ వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రకటించారు. దీంతో స్పందించిన ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ హుటాహుటిన పని జరుగుతున్న ప్రదేశానికి పోయి కాంప్లెక్స్ నిర్మాణ పనులను అడ్డుకున్నారు.

### ఇది ప్రైవేట్ భూమి..

సర్వే నెంబర్ 90లోని 1,333.33 చదరపు గజాల భూమి పూర్తిగా ప్రైవేట్ భూమి అంటూ దీనిని కొనుగోలు చేసిన కాసం నమ:శివాయ చెప్పుకొస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను వివిధ దినపత్రికలో బహిరంగ ప్రకటన ద్వారా తెలిపారు. ఫస్లీ కన్నా ముందునుంచే ఈ భూమికి చెందిన ప్రైవేట్ వారి దస్తావేజుల ఆధారంగానే గొట్టిముక్కుల రాజిరెడ్డి కుమారుడు గొట్టిముక్కుల నరేష్ రెడ్డి నుంచి కొనుగోలు చేసినట్లు నమ:శివాయ ప్రకటిస్తున్నారు. అందుకు సంబంధించిన అన్ని ఆదారాలను చూపుతున్నారు.

### కొండా మురళి సెట్ బ్యాక్..

ఆజంజాహి మిల్లు కార్మికుల యూనియన్ భవనం పేద కార్మికులకే చెందేలా కృషి చేస్తానంటూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రెస్ మీట్ పెట్టి హామీ ఇచ్చారు. 40 ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఏనాడూ భూముల కబ్జాలకు పాల్పడలేదని తేల్చి చెప్పారు. షాపింగ్ మాల్ నిర్మాణం కోసం నమ:శివాయ తనను హైదరాబాద్ లో కలిసి వందలాది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని చెప్పి ఆహ్వానిస్తేనే శంకుస్థాపనకు వెళ్లానన్నారు. తాను ఎప్పుడు కార్మికుల పక్షపాతినని చెప్పుకొచ్చారు. కార్మిక భవన్ కబ్జా గురించి తనకేమీ తెలియదన్నారు. వెంటనే పనులను నిలిపివేయాలంటూ వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ ను ఆదేశించడంతో ఆయన పనులు జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని పనులను నిలిపివేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. కాదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో కాంప్లెక్స్ నిర్మాణ పనులకు బ్రేక్ పడింది.

### బురిడి కొట్టించారు..

ఇదే అదునుగా చేసుకున్న ఆరుగురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కార్మిక భవన్ కు చెందిన భూమిని సెటిల్ చేస్తామంటూ కాసం నమ:శివాయను బురిడీ కొట్టించారు. మురళన్నకు మేము ఎంత చెప్తే అంత..ఆయనతో కానిదాన్నికూడా మేము సెటిల్ చేస్తాం అంటూ హామీ ఇచ్చారు. ఛానళ్లన్నీ మా చేతిలోనే ఉన్నాయి.. అదే విధంగా ఏ పత్రికలో కూడా వార్త రాకుండా చూసుకుంటాం అంటూ నమ్మబలికారు. మమ్మల్ని కాదని ఎవడూ చిన్నవార్త కూడా రాయడంటూ భరోసా కల్పించారు. చిన్నా, చితకా పత్రికలు, యూట్యూబ్ వాళ్లతో పెద్దగా అయ్యేదేం లేదన్నారు. దీనికి హంటర్ రోడ్డులోని 'కాసం'కే చెందిన హోల్ సేల్ జనతా సేల్ ను వేదికగా మార్చుకున్నారు.

### విచక్షణ కోల్పోయి..

హోల్ సేల్ జనతా సేల్ వేదికగా ఆరుగురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కాసం నమ:శివాయతో సమావేశమయ్యారు. మేము మా చానళ్లలో స్క్రోలింగ్ వేస్తే మొదటికే మోసం వస్తుందంటూ బెదిరించారు. కోట్ల రూపాయల విలువచేసే భూమి కావడంతో పెద్ద మొత్తంలో చెల్లించేలా నమ:శివాయతో డీల్ కుదుర్చుకున్నారు. అయితే అక్కడ సీసీ కెమరాలు ఉంటాయన్న విచక్షణ కోల్పోయి మిట్ట మధ్యాహ్నం నిస్సిగ్గుగా బట్టల దుకాణానికి వెళ్లి సెటిల్ మెంట్ చేసుకున్నారు. అడ్వాన్స్ గా పెద్దమొత్తంలోనే దండుకున్నారు.

### వైరల్ గా మారిన వార్త..

గొట్టంగాళ్ల సెటిల్ మెంట్ విషయం ఆనోట..ఈనోట బయటికి పొక్కడంతో నగరంలో వైరల్ గా మారింది. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన జర్నలిస్టులు ప్రైవేట్ వ్యక్తుల కొమ్ముకాస్తూ లక్షల రూపాయల డీల్ కుదుర్చుకోవడంపై జనం మండిపడుతున్నారు. అయితే కొండా మురళితో కానిది వీరితో అవుతుందని కాసం నమ:శివాయ నమ్మడం అతని అవివేకానికి నిదర్శనం అని చెప్పుకొంటున్నారు. జర్నలిస్టుల ముసుగులో సెటిల్ మెంట్లు చేసే దొంగలనే ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యాపారులు నమ్ముతున్నారంటున్నారు.

# కమ్యూనిస్టుల పునరేకీకరణ.. తక్షణావసరం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశంలో కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరం అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)100వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా స్థానిక వెయ్యి స్థంబాల దేవాలయం నుంచి హనుమకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ పెట్రోల్ పంపు వరకు కొనసాగిన ఈ ప్రదర్శనలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎర్రజెండాలు చేతబూని సీపీఐ జిందాబాద్..మార్క్సిజం, లెనినిజం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షత జరిగిన సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలు, పోరాటాల చరిత్ర కలిగినది సీపీఐ ఒక్కటే అన్నారు. అలాంటి పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతున్నామన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలబడాల్సిన




అవసరం ఉందని, అందుకు కమ్యూనిస్టులు పునరేకీకరణ కావాలన్నారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని, అలాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమన్నారు. అందులో అనేక త్యాగధనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని ఉనికిపుచ్చుకొని ముందుకు నడుస్తామని చెప్పారు. ఓట్లు, సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడేది, పోరాడుతున్నది కేవలం సీపీఐ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, నాయకులు జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి, యేష బోయిన శ్రీనివాస్, మాలోతు శంకర్, బత్తిని సదానందం, కామెర వెంకటరమణ, గడ్డం రాజనర్సు, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, గుంటి రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి




**వరంగల్ వాయిస్, ఎంజీఎం :** నగరంలోని 11వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎంజీఎం కూడలిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ తీసుకొచ్చిన సంస్కరణలు, చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్యాన్ని సాధించారన్నారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలుచేస్తోందని ఆనాడే చెప్పాడన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు, మౌన ముని, మేధావి, ఆర్థికవేత్త, దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడిని నేడు కోల్పోయామన్నారు.

# పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మాజీ సర్పంచులకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరుతూ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తక్షణమే సర్వ సర్పంచుల బిల్లులు చెల్లించాలని, సర్పంచులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. జిల్లా సర్పంచ్ ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెండ్ లక్ష్మణ్ గ్రామాల అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా సర్పంచులు తమ సొంత డబ్బులను తెచ్చించి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారు. పల్లె ప్రగతిలో భాగంగా అనేక కార్యక్రమాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన సర్పంచులకు నేటి వరకు బిల్లులు చెల్లించకుండా పాలకులు నిర్లక్ష్యం చేయడం తగదు. పెండింగ్ బిల్లుల ఫలితంగా అప్పుల పాలై సర్పంచులు అనేకమంది రాష్ట్రంలో ఆత్మహత్యలు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు మాపు అంటూ సర్పంచ్ ల బిల్లులు విడుదల చేస్తామంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ మంత్రులు మాటలతో కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో గ్రామాల్లో ప్రస్తుతం అభివృద్ధి కుంటుపడిపోయిందని, తక్షణమే సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చేసిన అనంతరం మాత్రమే కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల సాయిలు, బొబ్బ వెంకటరెడ్డి, గణేష్, ఇస్లావత్ నరేష్, మేడి శారద, మాల్సూర్ గుట్టయ్య, గుగులోత్ రెడ్యానాయక్, బాలు నాయక్, గుగులోత్ రాంచందర్, బానోత్ దాము, ఆంగోత్ కిషన్, వీరన్న, భూక్యా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా... బిల్లులు ఇప్పించు..

### మాజీ సర్పంచ్ ల వినతి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని గ్రామ సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం శుక్రవారం మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతున్న ఉద్దేశంతో గ్రామ సర్పంచులు గత ఐదు సంవత్సరాలు గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గత ఐదేళ్లలో గ్రామ సర్పంచులు అప్పులు తెచ్చి అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామాల్లోని పంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనం, అంతర్గత సీసీ రోడ్లు, వీధిలైట్లు, మన ఊరు మన బడి, రైతు వేదిక, శ్మశాన వాటిక పనులను అప్పులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత ధోరణితో సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్రావు, ముస్తాలపల్లి సర్పంచ్ బొట్ల రవీందర్, పులిగిల్ల సర్పంచ్ సదానందం పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**వరంగల్ వాయిస్ తొర్రూరు :** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కడెం రాజాలు కుమారుడు కడెం హరీష్ ప్రమాదవశాత్తు అమ్మాపురంలోని క్వారీలో పడి గురువారం రాత్రి చనిపోగా ఘటన జరిగిన చోటికి వెళ్లి అతడి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా క్వారీ యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి వారి కుటుంబాన్ని ఆదుకోవలసిందిగా కోరారు, ఈ ఘటనపై స్పందించి ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీటీసీ అంజయ్య, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, తొర్రూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, గ్రామస్తులు, బేడ బుడగజంగం కుల పెద్దలు పాల్గొన్నారు.

## జడల రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

### అండగా నిలిచిన పద్మశాలి సంఘం



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రానికి చెందిన పద్మశాలి నిరుపేద కుటుంబానికి చెందిన జడల రమేష్(49) తీవ్ర అనారోగ్యానికి గురై ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి కమలాపూర్ పద్మశాలి సంఘం అండగా నిలిచి ఆర్థిక సాయంతో ఆదుకుంది. రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేసి చేయూతనిచ్చింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కమలాపూర్ సంఘం సభ్యులు పోరండ్ల రమేష్, మెండు రమేష్, వావిలాల మురళి, చేనుమల్ల శ్రీకాంత్, నరసింహస్వామి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావడానికి వడివడిగా అడుగులు వేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్ర బాబు) అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోను బస్టాండ్ సమీపంలో టీడీపీ మండలాధ్యక్షుడు బోక్క రామచంద్రయ్య (చంద్రబాబు) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1982లో స్థాపించిన టిడిపి పార్టీ అనతి కాలంలోనే తెలుగు ప్రజల మన్ననలు పొంది పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టి పేద ప్రజల కొరకు రూపాయి కిలో బియ్యం,పేదలు ఉండటానికి పక్కా ఇల్లు, మహిళ సాధికారత పేరుతో మహిళలకు సమాన హక్కులు కల్పించుట, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి, విద్యా,వైద్యం,టెక్నాలజీకి పెద్దపీట వేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్ అంబాసిడర్ గా మార్చింది టిడిపి పార్టీ హయాంలోనే అని అయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు ఎడ్ల మల్లేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జహంగీర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మగొని నరసయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, టీడీపీ జిల్లా నాయకులు బస్సాటి కొమరాజి, బస్సాటి తానాజీ, అడ్డూరి శ్రీనివాస్, గండికోట యాదగిరి, మధుసూదన్, ఉపేందర్, యాదగిరి, టీడీపీ మండల నాయకులు లక్ష్మీనారాయణ, మల్లేష్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ ఫారెస్టుపై పరిశోధన పత్రం



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన పొడిశెట్టి వరుణ్ కవ్వాల్ టైగర్ రిజర్వు అడవులపై పరిశోధన పత్రాన్ని సమర్పించాడు. సిద్దిపేట జిల్లా ములుగు అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో ఎమ్మెస్సీ 2022-24 బ్యాచ్‌కు చెందిన వరుణ్ తన ఎమ్మెస్సీ పరిశోధనలో భాగంగా "గిట్టల క్షీరజాల మేత, ఉడుంపూర్ రేంజ్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ అడవులపై ప్రభావం"అన్న అంశంపై పరిశోధించి దాని ఫలితాలను ప్రచురించాడు. ఈ పరిశోధన చైర్మన్ డాక్టర్ మిల్కూరి చిరంజీవ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించడం గర్వంగా ఉందని వరుణ్ పేర్కొన్నాడు. ఈ పరిశోధన అటవీ సంరక్షణ, నిర్వహణకు తోడ్పడుతుందని తెలిపాడు. ఈ పరిశోధన ద్వారా ఎక్కువగా మేయడం వలన జీవవైవిధ్యం, నేల లక్షణాలు దాని సారం, అలాగే వృక్ష జాతి పునరుత్పత్తిపై ఉదుంపూర్‌లోని అడవులలో ఎలాంటి ప్రభావం ఉంది అని కనుగొనడం జరిగింది.

## డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే వదిలేది లేదు

### పోలీసుల హెచ్చరిక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేశారు. సరైన వెహికిల్ డాక్యుమెంట్స్ లేనివారికి, మద్యం సేవించి వాహనం నడిపిన వారికి జరినామా విధించారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ ఎక్కువ శాతం ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత మహిళల రాస్తారోకో



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** మండలంలో రహదారి విస్తరణ నిర్మాణపు పనులు 50 ఫీట్లతో చేపట్టాలంటూ బాధిత మహిళలు ఆందోళన చేపట్టిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. రహదారి విస్తరణ పనులు 80 ఫీట్లతో కాకుండా 50 ఫీట్లతో చేపట్టి పరిహారం అందించాలని బాధిత మహిళలు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి దర్గా సెంటర్ వరకు రహదారి విస్తరణకు అధికారులు 80 ఫీట్లకు మార్కింగ్ చేశారు. దీంతో రహదారికి ఇరువైపులా ఇళ్లు... షాప్ లు.. భూములు కోల్పోయే బాధితులు రహదారిపై రాస్తారోకో చేపట్టి 50 ఫీట్లకు కుదించి రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రహదారి విస్తరణకు నష్ట పరిహారం చెల్లించకపోవడం అన్యాయమని, తక్షణం బాధితులకు నష్టపరిహారం అందించిన తర్వాతనే రహదారి విస్తరణ నిర్మాణం పనులు చేపట్టాలని బాధితులు డిమాండ్ చేశారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## ➲ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, సుబేదారి :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ, దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ అని ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందన్నారు. ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాద రహితుడిగా పేరు పొందారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా సోనియా గాంధీ, అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదన్నారు. సోనియా గాంధీకి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల ఆద్యుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు బిల్లును ఉభయ సభల్లో ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కే దక్కిందని కొనియాడారు. మన్మోహన్ హయాంలో క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని ఆర్థిక సంస్కరణలతో గట్టెక్కించి అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించారన్నారు. అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని కొనియాడారు.

## మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని వెంకట్రామ జంక్షన్ లో మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందడంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఒక్కసారిగా శోకసముద్రంలో మునిగిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుగాల శరత్, ఎర్రం కమల్, పోలేపాక విశాల్ బాబు, దౌడు నాగరాజ్, పోలేపాక యాకూబ్, కొమ్ము అమర్, కోగిలా యాకూబ్, పోలేపాక శ్రవణ్, చెరుకు సందీప్, పోలేపాక అరుణ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు గూడ శారద, కాశ శ్రీదేవి, గూడ లావణ్య, నరెడ్ల సప్న, సరిత, నరేడ్ల సంధ్య, నరేడ్ల శారద, విజయ, అను, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## నెల్లికుదురు మండల కేంద్రంలో ..



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్థిక వేత్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం డీసీసీ ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు ఎనలేనివి, దేశంలో గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకోచ్చారన్నారు. 2004-2014 మధ్య వరుసగా రెండు పర్యాయాలు అత్యున్నత పదవిని నిర్వహించిన మన్మోహన్ సింగ్, దేశ వృద్ధి పథాన్ని మార్చిన భారతదేశ ఆర్థిక సరళీకరణకు రూపశిల్పిగా పరిగణించబడ్డాడు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, దాసరి ప్రకాష్, డైరెక్టర్ గుగులోత్ భాస్కర్ నాయక్, పులి నరసయ్య, వెన్నం క్రాంతి రెడ్డి, మాదరి ప్రశాంత్, కొంపల్లి శ్రీశైలం, హెచ్చు మల్లేశం, పెరుమాండ్ల సమరం, గడ్డమీది వేణు, బిచ్చు, పులి శ్రీను, హనుమంతు, పులి మురళి, బానోత్ రమేష్, బీమన్న, వెంకటేశ్వర్లు, మంగు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం ఒక మంచి మాజీ ప్రధాని కోల్పోవడం, కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్ మెరుగు శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్, పరకాల ఉమ్మడి మండల మీడియా ఇంచార్జ్ ధర్నా వేణుగోపాల్, లక్కం వసంత, ఎండీ షఫీ, సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం శివ, పసుల భద్రయ్య, గోవింద సురేష్, సుధమల్ల కిషోర్, గూడెల్లి రంజిత్, దుప్పటి రాజేష్, సుధామల్ల రమేష్, ములుగురి శ్రీనివాస్, బొచ్చు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో..




**వరంగల్ వాయిస్, కాజీపేట :** భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణ రూపకర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నర్మెట వెంకటరమణ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ శ్రేణులందరూ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కూరి రమేష్, సీనియర్ నాయకులు గంగుల శ్రీ నివాస్ రెడ్డి, నాగపూరి రాజయ్యగౌడ్, బస్కె శ్రీలేఖ కృష్ణ, శీలం రమేష్ కుమార్, నర్మెట వేణుగోపాల్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు బస్కె ప్రణయ్, ఆకారపు శివాజీ, బాస్కె రావి, నూటెంకి సతీష్, దామెర్లప్పుల కోటేశ్వర్, లాదేళ్ల కుమార్, బత్తిని విజ్జగిరి, రుద్రోజు సంపత్, బుర్ర మధు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం బాధాకరం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా నడిపిన సమర్థ నాయకుడు మన్మోహన్ సింగ్ అని, ఆయన మరణం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూరు పట్టణంలో ఓ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలకపాత్ర పోషించి, మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావుడాయన అని అన్నారు. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని తెలిపారు. నేడు భౌతికంగా మన్మోహన్ సింగ్ మనకు దూరమైనా.. ఆయన ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలందరు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ సంతోష్, ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు పెద్దగని సోమయ్య, ధరావత్ సోమన్న, జయపాల్ రెడ్డి, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్లలో..



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి, భారత ఆర్థిక వ్యవస్థకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు. టేకుమట్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ సింగ్ మరణవార్త దిగ్భ్రాంతి గురి చేసిందని వారి ఆత్మకు శాంతి కలగాలని కాంగ్రెస్ నాయకులు దేవుడ్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి వీరేశం,మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్, పొన్నం సాంబయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి, మండల నాయకులు వంగ నరేష్, ఎలబోయిన రాజేందర్, సంగీ రవి, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, గోనపల్లి సంపత్, బోనగిరి తిరుపతి, దాసరి కుమారస్వామి, గుర్రపు దయాకర్ యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నూనేటి రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్గూరి అనిల్, కాంగ్రెస్ యూత్ మండల నాయకులు బోండ్ల మహేష్,పేసరు విఘ్నేష్, బీనవేణి శ్రీను, మోర మొండయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, డిసెంబర్ 27, 2024

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సరికొత్త రెవిన్యూజిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఈనెల 28న పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట సాయన్న పిలుపునిచ్చారు. శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సంబంధిత సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రెవిన్యూజిస్ట్ వ్యతిరేకంగా సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అనేక సంవత్సరాలు అంతర్గతంగా పోరాడుతూ వస్తున్నారు. ఇదే క్రమంలో విప్లవకారులు నటిస్తూ లో లోపల రెవెన్యూజిస్ట్ భావాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇలాంటి విప్లవకారులను ప్రజలు తిరస్కరిస్తారని వారి పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని, వారి కుటిల రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలని కోరారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలతో వేలాది ఎకరాలు పంచిన చరిత్ర ఉంది. ఇదేవిధంగా కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన పోరాడిన ఘనత విప్లవ పార్టీది అన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలని, మునుముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ప్రజాసామికవాదులు మేధావులు ఆలోచించి నయా రెవిన్యూజిస్ట్ భావాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు జాటోత్ భిక్షపతి, తొర్రూరు మండల నాయకులు లింగాల లింగాచారి, వల్లపు సాయిలు, వెంకన్న, మల్లయ్య, శ్రీను, దసురు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కార్పొరేటర్ మామిండ్ల రాజు ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు భారత రాజకీయాల్లో చిరస్మరణీయంగా నిలుస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల ఆధ్వర్యంలో..




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హనుమకొండ అదాలత్ కోర్ట్ లో శుక్రవారం న్యాయవాదులు మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ కందుకూరు రాజీనీకాంత్, సీనియర్ న్యాయవాది అయిత ప్రసాద్, దైద డేవిడ్ రాజుకుమార్, ఈర మహేందర్, మంద సుభాష్, కె.సూరయ్య, రమేష్, శ్రీనివాస్ లీగల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాగలోని మహాకుంభ మేళాకు విశాఖ నుంచి ప్రత్యేక రైళ్లు



**వరంగల్ వాయిస్, విశాఖపట్టణం :** జనవరి 13నుంచి ఫిబ్రవరి 26వరకు ప్రయాగ్ రాజ్ లో జరిగే మహాకుంభ మేళాకు విశాఖ నుంచి 9ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు ఈస్ట్ కోస్టల్ రైల్వే వెల్లడించింది. విశాఖ–గోరఖ్పూర్ మధ్య జనవరి 5, 19, 16తేదీల్లో 08562 నంబర్ రైలు ప్రయాణిస్తుందని తెలిపింది. విశాఖ–దీన్ దయాళ్ స్టేషన్ల మధ్య 08530 నంబర్ రైలు జనవరి 9, 16, 23, ఫిబ్రవరి 6, 20, 26 తేదీల్లో నడుస్తుందని వివరించింది.

## దేశ ఆర్థిక వ్యవస్థ ఆధునిక నిర్మాత మన్మోహన్ సింగ్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఆధునిక నిర్మాతగా పేరొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సౌమ్యత, వినయానికి ప్రతీక అయిన మన్మోహన్ దేశ రాజకీయాలకు మార్గ దర్శకుడని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, వలి హైదర్, మారపల్లి కట్టయ్య, మారపల్లి రాజేందర్, వరదరాజు, భాసని మార్కండేయ, మాడిశెట్టి చిరంజీవి, దామరకొండ కొమరయ్య, వలపదాసు రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ జక్కుల ఆధర్వంలో..



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట చౌరస్తాలో కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పూలమాల వేసి ఘన అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, మన్మోహన్ సింగ్ దేశం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకుష్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, నాయకులు సిరిల్ లారెన్స్, జయకర్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు నీలక్క, సరోజన, బర్ల రాజ్, శ్రీకాంత్, భైరబోయిన రమేష్, భరత్, రెహమతుల్లా, కరుణాకర్, బొందియాల్, శివరాం, రవి, విజయ్, రాజేష్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పీజియన్ కంపెనీ అవుట్ లెట్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నయీంనగర్ వాగ్దేవి విద్యాసంస్థల ఎదురుగా మెయిన్ రోడ్డులో నిర్వాహకులు నల్లవెల్లి మధుకర్ రెడ్డి–మాధవి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి ఎంటర్ప్రైజెస్ పిజియన్ కంపెనీ అవులేట్ షాపును శుక్రవారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీజీవీబీ వరంగల్ బ్రాంచ్ రీజినల్ మేనేజర్ జీపీఎస్ చైతన్య కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మధుకర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే నాణ్యమైన గృహోపకరణ పీజియన్ కంపెనీ వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సూరంరాజు, రాజు నాయక్, ఏపీజీవీబీ ఉద్యోగులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గం, నడికూడ మండలం, నర్సక్కపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన కొడపాక రాధమ్మ అకాల మరణం చెందగా వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుమలత కరుణాకర్, మాజీ ఉప సర్పంచ్ ధర్మారావు, నాయకులు వరికెల కిషన్ రావు, నాగుర్ల సంతోష్ రావు, మోర్తాల దేవేందర్, మోహన్ బాబు, జన్ను స్వామి, విజేందర్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అర్హులైన నిరుపేదలకు అందుటకు ఇంటి సర్వే ఎన్యూమరేటర్లు కృషి చేయాలని ఇందిరమ్మ కమిటీ చైర్మన్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. శుక్రవారం ఉర్సు సీఆర్పీ భవన్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు లు పరిశీలించడానికి నియమించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎన్యూమరేటర్లు ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్లు, ఆర్పీలు వెళ్లి వారి పూర్తి సమాచారం సేకరించాలని, దరఖాస్తులు పెట్టుకోని వారు అందుబాటులో లేకుంటే మళ్లీ వారి ఇంటికి వెళ్లి వివరాలను సేకరించాలని చైర్మన్ మరుపల్ల రవి కోరారు. దరఖాస్తులు పెట్టుకోని వారందరి ఇండ్ల వద్దకు ఎన్యూమరేటర్లు వస్తారని, ఈ ప్రక్రియ వారం రోజులు కొనసాగుతుందన్నారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. సమావేశం ప్రారంభం కాగానే మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం తెల్పి రెండు నిమిషాలు మౌనం పాటించారు. 40వ డివిజన్ లో ఇందిరమ్మ కమిటీ నియమింపజేసిన మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుకు కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ వార్డు ఆఫీసర్ శంకర్, సభ్యులు గడ్డం స్రవంతి, ఎండీ అక్తర్, పాల కొమరస్వామి, బిల్ కలెక్టర్ రాజ్ కుమార్, ఎన్యూమరేటర్లు ఆర్పీలు ఉన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, డిసెంబర్ 27, 2024

## మౌన మునికి మహా నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ దామెర మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకుడు బిల్లా రమణారెడ్డి మాట్లాడుతూ "ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్ దేశం గుర్తుంచుకుంటుందని అన్నారు. ఆర్బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దూరిశెట్టి భిక్షపతి, మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి రవి, సీనియర్ నాయకులు సదిరం పోచయ్య, దుబాసి రాజేందర్, పుచ్చకాయల లింగారెడ్డి, బిల్లా రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు ఆకునూరి రమేష్, జన్ను రామచందర్, మాదాసి వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు నల్ల సుధాకర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దామెర శంకర్, సుజాత, రాజిరెడ్డి, ఊరుకొండ గ్రామ కమిటీ అధ్యక్షులు భిక్షపతి, జక్కుల కుమారస్వామి, సదిరం లింగయ్య, పెంట కొమురయ్య, కిన్నెర కోటి, ముప్పు కుమారస్వామి, దామెర అనిల్, గ్రామ మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ యాకుబ్, యూత్ అధ్యక్షులు జన్ను కిరణ్, గొల్లపల్లి వీరయ్య, ఇట్టబోయిన కుమారస్వామి, ఆటో యూనియన్ అధ్యక్షులు మధుకర్, రమేష్ బాబు, క్రాంతి, జన్ను కుమార్, కందికొండ సతీష్, వెంకటేష్, అల్లి రాజు, గన్నారం రాజయ్య, దుప్పటి స్వామి, భద్రయ్య, పోలేపాక స్వామి, గడ్డం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## కొరివి పరమేష్ కు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వేములవాడ మున్నూరుకాపు సంఘ భవనంలో ఇటీవల వరంగల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కొరివి పరమేష్ పటేల్ ను మున్నురుకాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, బీసీ సాధికారిత సభ్యులు, సంఘ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు యువత రాజకీయాలతో పాటు అన్ని రంగాలలో ముందుండి మున్నూరు కాపు కులస్తులు అందరికీ సహాయ సహకారాలు అందించాలని మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరవి పరమేష్ పటేల్ మాట్లాడుతూ నాకు ఓట్లు వేసి గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా యువకులకు ఎంతో రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, జూపల్లి వెంకటేశ్వరరావు, కిరణ్, అంజలి యాదవ్, హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ వాసు కుమార్, వేములవాడ టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, బీసీ సాధికారిత సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పులి తిరుగుతుందని గ్రామాల్లో దండోరా



**వరంగల్ వాయిస్, నల్లబెల్లి :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం పరిసర ప్రాంతాల్లో పులి సంచారంపై శుక్రవారం టామ్ టామ్ వేయించారు. రుద్రగూడెం సమీపంలో పులి, తనపిల్లలతో తిరుగుతుందని సమీప ప్రాంత రైతులు, ప్రజలు రాత్రివేళ అవసరమైతే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. ఒకవేళ బయటకు వచ్చిన రైతులు గుంపులుగా వెళ్లాలని ఒంటరిగా వెళ్లకూడదని అధికారులు సూచించారు.

# గణపేశ్వరాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### ➲ డాక్టర్ దంపతుల విన్నపం

**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని కాకతీయుల గణపేశ్వరాలయ సముదాయ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పరకాల లలిత నర్సింగ్ హోమ్ యజమానులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ డాక్టర్ లలితా దేవి( హనుమకొండ డీఎంహెచ్ఓ), జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ కోడూరి నవీన్ కుమార్, డాక్టర్ సుమతి, డాక్టర్





ప్రవీణ్ కుమార్, డాక్టర్ దీపా రేఖ దంపతులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారు శుక్రవారం భవాని సహిత గణపేశ్వర స్వామికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో భవానీ మాతకు పట్టు వస్త్రాలను సమర్పించారు. గణపతి, నందీశ్వరులకు పూజలు చేసి గోమాతలకు పండ్లు సమర్పించారు. పూజారి జూలపల్లి నాగరాజు వారిచే అర్చనలు చేయించారు. కాగా, ఆలయ పరిరక్షణ కమిటీ డాక్టర్ దంపతులకు పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించింది.

## ఏబీవీపీ రాష్ట్ర నూతన కార్యవర్గంలో ఓరుగల్లుకు పెద్దపీట











**వరంగల్ వాయిస్, వరంగల్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలు 23 నుంచి 25 వరకు సిద్దిపేటలో నిర్వహించడం జరిగింది. ఈ ఈ రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జానా రెడ్డి ప్రకటించారు. నూతన రాష్ట్ర కార్యదర్శిగా మన ఓరుగల్లు నుంచి కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ మాచర్ల రాంబాబును ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిట్ ప్రొఫెసర్ పెరుగు శ్యామ్, రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా ఎల్బీ కళాశాల అధ్యాపకులు కొత్తపల్లి సుధాకర్, కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ అంబాల కిరణ్, హనుమకొండ జిల్లా కన్వీనర్ అరపెల్లి సుజిత్ లను నూతన కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రవణ్, భారత్, శ్రీజ, హరికృష్ణ, పూజ వీరిని ఏబీవీపీ రాష్ట్ర కమిటీలో హనుమకొండ నుంచి తీసుకున్నారు.

## "డీపీఆర్ఓ" ఆఫీస్ లో పనిచేస్తా అంటూ "ఓవ్యక్తి" హల్చల్.!

### కారుకు పోలీసు సైరన్ బిగింపు
### ప్రశ్నించిన వారిపైన దురుసు ప్రవర్తన




**వరంగల్ వాయిస్, వరంగల్ :** మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఉన్న ఎస్బీఐ బ్యాంకులోకి పని నిమిత్తం శుక్రవారం మధ్యాహ్నం ఎర్టిగా కారులో వచ్చిన ఓవ్యక్తి, పార్కింగ్ ఏరియాలో అతని కారులో ఉండి, కారులో ఉన్న పోలీస్ సైరన్ రెండు, మూడుసార్లు మోగించడంతో, అక్కడే ఉన్న జర్నలిస్టులు కొందరు ఎందుకు సైరన్ మోగిస్తున్నారని ప్రశ్నించారు. అందులో ఉన్న వ్యక్తి నా ఇష్టం, నేను డీపీఆర్ఓ ఆఫీస్ లో పని చేస్తా, మీకేం అవసరం? అని ఎదురు మాట్లాడుతూ, మీ పేపర్లో వేసుకుంటారా, వేసుకోండి, ఏమౌతుంది. మహా అయితే ఫైన్ పడితే కట్టుకుంటాను అంటూ జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించాడు. సదరు వ్యక్తి వివరాలు సేకరించగా తాను ఏ ఆఫీస్ లో కూడా పనిచేయట్లేదని తెలిసింది. ఇలా గతంలో కూడా డీపీఆర్ఓ ఆఫీస్ లో పనిచేస్తానని నగరంలో ఉన్న రిపోర్టర్లను బెదిరించాడని ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి వ్యక్తిపై, పోలీసులు, డీపీఆర్ఓ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. పోలీస్ సైరన్ కలిగి ఉన్న కారును అదుపులోకి తీసుకొని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రాణం తీసిన భూ వివాదం

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** రెండు కుటుంబాల భూ తగాదాల మధ్య జరిగిన గొడవలు ఒకరి ప్రాణం తీశాయి. కాటారం మండల కేంద్రంలోని ఇప్పల గూడెంకు చెందిన డోంగిరి బుచ్చయ్య(55) అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన సోదారి లింగయ్య అనే వ్యక్తి కుటుంబంతో గత కొన్ని ఏండ్లుగా భూవివాదం చెలరేగుతుంది. రెండు కుటుంబాల మధ్య ఉన్న భూ వివాదంతో ఈరోజు ఒకరు ప్రాణాలు కోల్పోగా.. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఇప్పల గూడెంకు చెందిన డోంగిరి బుచ్చయ్య శుక్రవారం ఉదయం వివాదంగా ఉన్న సోదారి లింగయ్య భూమి దగ్గరికి వెళ్లారు. లింగయ్య, భార్య పద్మ , బుచ్చయ్య మొదట ఇద్దరు గొడవ పడ్డారు. దీంతో బుచ్చయ్య ఆవేశంతో లింగయ్య భార్య పద్మను పారతో కొట్టడంతో లింగయ్య భార్య పద్మ తీవ్ర గాయాలపాలయింది. ఈ విషయాన్ని సోదారి లింగయ్య తన కుమారుడు సోదారి పవన్ కు చెప్పారు. తల్లి గాయపడిన విషయాన్ని తెలుసుకున్న పవన్ ఆవేశంతో ఇంటికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో కాటారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని పశువుల ఆసుపత్రి ముందు దొంగిరి బుచ్చయ్య కనబడ్డాడు. వెంటనే పవన్ అక్కడే ఉన్న కర్ర



తీసుకుని బుచ్చయ్య తలపై కొట్టగా కింద పడి అక్కడికక్కడే మరణించాడు. రెండు కుటుంబాలు సాగు చేసుకుంటున్న భూమికి ఎవరికి భూమిపై తగిన రికార్డులు లేవని, తెలిసింది. గతంలో కూడా ఈ రెండు కుటుంబాలు ఘర్షణ పడగా కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రావు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, డిసెంబర్ 27, 2024




- 20 ఏళ్లుగా పొగాకు నియంత్రణ పోరాటం
- అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు
- సమాజ హితమే ఆయన లక్ష్యం











# కారణ జన్ముడు.. మాచన రఘునందన్


గడ్డం కేశవమూర్తి

**"సార్.. దమ్ము కొట్టే ముందు ఒక్క క్షణం మీ హృదయం ఆవేదనను అర్థం చేసుకోండి" అని ప్రార్థిస్తూ.. పొగ తాగే వాళ్ల చేత ఆ అలవాటు మానేలా చేస్తున్నారో ఓ వ్యక్తి. అతడు వైద్యుడు కాదు.. సంఘ సేవకుడూ కాదు.. ఓ అధికారి. దర్జాగా సంపాదించి ఆస్తులు, అంతస్తు లు సంపాదించే కొందరు అధికారులకు భిన్నంగా 20 ఏళ్లుగా పొగాకు నియంత్రణకు పాటు పడుతున్నారు. సార్.. సార్.. అని ప్రాధేయపడి. పొగాకు, గుట్కా, బీడీ, సిగరేట్ లను మానేస్తే మంచిదని జనం ఆలోచించేలా చేస్తూ.. వారి, వారి జీవితంలో గొప్ప మార్పు కోసం పరితపిస్తున్నారు మాచన రఘునందన్.**

ఓ అధికారికి ఏదో సాధించాలన్న తపన.. ఆ తపనకు తగ్గ కమిట్ మెంట్ ఉండటమంటే కాస్తా అరుదైన విషయమే. అలా.. అని ఎవరూ అలా ఉండరని కారు. అలా ఉండే వారిలో ఒకరే మనమిప్పుడు చెప్పుకునే రఘునందన్ మాచన. పౌరసరఫరాల శాఖలో ఎన్ ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాహసీల్దార్ గా నిత్యం దాడులు, తనిఖీలు నిర్వహించే అధికారులు ఎందరో ఉన్నారు. కానీ అలా అయితే రఘునందన్ గురించి చెప్పుకోవడమెందుకు..? అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్ కార్యక్రమానికి హాజరైన ఓ ప్రజా ఆరోగ్య నిపుణుడు ఆచార్య సోను గోయల్ హైదరాబాద్ లో.. పాత్రికేయులతో మాట్లాడుతూ.. "మాచన" గురించి ప్రస్తావించారు. సమాజంలో కొందరు అరుదైన వ్యక్తులు ఉంటారని, వారిలో బహు అరుదుగా కారణజన్ములు ఉంటారని, అలాంటి వారిలో మాచన రఘునందన్ ఒకరని ఆయన కొనియాడారంటే మాచన ఎంత ప్రత్యేకమైన వ్యక్తే అర్థం చేసుకోవచ్చు..

## పొగాకు నియంత్రణకు ఆరాటం..

తన సర్వీస్ లో రఘునందన్ కు ఉద్యోగ బాధ్యతే కావచ్చు.. కానీ అందులోనూ మానవత్వం ఉంది. సమాజాన్ని ఉద్ధరించాలి, మార్చాలన్న తపన, కసి కనిపిస్తుంది. అందుకే ఈ అరుదైన అధికారికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. పొగాకు నియంత్రణలో రఘునందన్ డెడికేషన్ జర్మనీ దేశాన్నీ టచ్ చేసింది. రఘునందన్ ను వివిధ దేశాల ప్రతినిధులు తమ వద్దకు రావాలని ఆహ్వానిస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా పుకార్లు, ఫార్వర్డ్లు, తమకు గిట్టనివారిని ఉతికారేసే ఇష్టారీతి ద్వేషపు రాతలు రాసే వాళ్లే కనిపించే రోజుల్లో.. పొగాకు నియంత్రణపై రఘునందన్ అదే సామాజిక మధ్యమాలను ఉపయోగించుకుని కల్పిస్తున్న అవగాహన అంతర్జాతీయ సమాజాన్ని చేరుతోంది.

# Say No ToTOBACCO
# Quit TOBACCO
#Smoking Kills

అంటూ ట్విట్టర్ ద్వారా ఆయన పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారం, జర్మనీని ఆకట్టుకోగా... ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం తగిన గుర్తింపు ఇచ్చింది.

## అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు..

వైద్యుడు కానప్పటికీ అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్..తన కార్యక్రమాలకు రఘునందన్ ను ఆహ్వానిస్తోంది. అయితే ఇంతేనా.. "మాచన" అంటే...? పంజాబ్ ఛండీగఢ్ లో జరిగిన పొగాకు నియంత్రణ అంతర్జాతీయ సదస్సులోనూ "మాచన" భారత్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ గౌరవ ప్రతినిధిగా పాల్గొనడమంటే దాని వెనుక ఆయన అవిరళ కృషే కారణం. పొగాకు ఉత్పత్తుల వల్ల ఆరోగ్యానికీ, ఐశ్వర్యానికీ ముప్పు కలగక ముందే.. టుబాకో కు గుడ్ బై చెప్పే అవగాహన ప్రతి ఒక్కరిలో కల్గాలని ఆశిస్తున్న వ్యక్తి మాచన. మాచన రఘునందన్ ది సుమారుగా రెండు దశాబ్దాల కృషి. అయితే ఆ ఫలాలు ఇప్పుడు అందుతున్నాయి. ఆయన ఆశించిన మార్పు ఆయనెంచుకున్న లక్ష్యాల్లో కనిపిస్తోంది. ఆయన పేరు హైదరాబాద్ జిల్లా దాటి.. రాష్ట్రవ్యాప్తమై.. దేశం గుర్తించి... అంతర్జాతీయ సమాజానికీ వినిపిస్తోంది.

## పొగాకుపై అలుపెరగని పోరాటం..

మేడ్చల్ జిల్లా కేశవరంకు చెందిన "మాచన రఘునందన్ రంగారెడ్డి జిల్లాలో ఆంగ్లభాషా పండితుడిగా పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి పురస్కారాన్నందుకున్న అభిమన్యు కుమారుడు. తన ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూనే... పొగాకుపై ఉద్యమం చేస్తున్న పోరాటశీలి. అందుకే జాతీయస్థాయిలో పొగాకు నియంత్రణకు కృషి చేస్తున్న రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో కంట్రోల్ ... రఘునందన్ ని "టుబాకో కంట్రోల్ స్టాల్ వర్ట్" గా గుర్తించింది. అమెరికాకు చెందిన హెల్త్ మ్యాగజీన్ పల్మనరీ మెడిసిన్ కూడా రఘునందన్ విజయగాథను,వెల్డన్ రఘునందన్ అని కొనియాడింది. ఈమధ్యే రఘునందన్ విధి నిర్వహణలో కనబరుస్తున్న చొరవతో పాటే... ఆయన ఆశయాలు.. వాటికై "మాచన" పోరాటం గురించి తెలుసుకున్న పలువురు రఘునందన్ ను అభినందించడంతో తన బాధ్యత మరింత పెరిగిందంటారు "మాచన".

## సమాజ హితమే ఆయన లక్ష్యం

రఘునందనంటే ఓ నిబద్ధత గల ఉద్యోగి... తన విధులను బాధ్యతగా నిర్వహిస్తూనే... సమాజ హితం కోసం పోరాడే శ్రేయోభిలాషి. ఆరోగ్యానికి చేటు చేస్తున్న పొగాకు ఉత్పత్తుల వాడకం ను కూకటివేళ్లతో పెకిలించే చైతన్యం సమాజం నుంచే రావాలని పోరాడుతున్న ఉద్యమశీలి.. వీటన్నింటినీ మించి సామాన్యుల పాలిట సాటి మనిషిగా స్పందించే మానవీయకోణం.. మొత్తంగా మన రాష్ట్రం వాడు.. మనవాడు... నిత్యం అందరిలో ఒకడు.. కానీ, పొగాకు నియంత్రణలో.. సమాజ హితంలో అంతర్జాతీయ స్థాయిలో.. తనకంటూ ఓ ప్రత్యే'కథను' లిఖించుకుంటున్నవాడు రఘునందన్ మాచన. ఈ తాపసి తన జర్నీలో మరింత ముందుకెళ్లాలని... మరెందరో అధికారులకు, సామాన్యులకు ఈయన స్ఫూర్తి ఓ ప్రేరణ కావాలని ఆశిద్దాం..

**పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కథనం**


eLearning for Public Health

RCTC

Certificate Of Merit

This is to certify that

RAGHUNANDHAN MAACHANA

has met the requirement and thereby awarded a certificate of successful completion for Online "Basics Course on Tobacco Control"

By E-Learning for Public Health From 04-05-2021 to 05-08-2021

The candidate has been trained in the following modules:

Tobacco Epidemiology at global and national level, Tobacco use practices in India, Health and Socio-Economic Implications, Policy and Legislations, National Tobacco Control Programme (NTCP), Tobacco Cessation, Tobacco Industry Interference and Role of Civil Society and Academic.

Date of issue: 04-01-2022 Certificate No: 202110069

Course Director
E-learning for Public Health

THE BEST

For certificate verification queries, please email us at info@elearningforpublichealth.com









# మాజీ ప్రధానికి ఘన నివాళులు

### శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. అయన మృతికి సంతాపంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం పడిందని గుర్తు చేశారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కిందన్నారు. 2005లోనే మన్మోహన్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చి సామాన్యుడి చేతిలో అస్త్రంగా మార్చిందన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఎ.నాగరాజు, బుద్ధా జగన్, నాయకులు కూర వెంకట్, నాయిని లక్ష్మా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, చక్రాల రఘు, డాక్టర్ పులి అనిల్ కుమార్ యాదవ్, కట్టా రఘుపాల్ రెడ్డి, మొహమ్మద్ జాఫర్, గుంటి స్వప్న, మొహమ్మద్ అజ్గర్, పాలడుగుల ఆంజనేయులు, టి.మనోహర్, బి.శ్రీధర్ యాదవ్, క్రాంతి భరత్, షేక్ అహ్మద్, దండ్రే రమేష్, ఏదులాపురం లక్ష్మన్ పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, క్రైం :** ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడుతున్న వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. నెలవారి సమీక్షలో భాగంగా శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్న అంశాలపై స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. నేరాల నియంత్రణకు అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై సీపీ పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో కొంత దూకుడుగా వ్యవహరించాలన్నారు. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సివిల్ పంచాయితీలకు దూరంగా ఉండాలని, తప్పుడు కేసులు నమోదు చేయవద్దని సూచించారు. పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతాయన్నారు. ముందస్తు సమాచార సేకరణతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మనాన్ భట్, డీసీపీలు రాజమహేంద్రనాయక్, రవీందర్, అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఎస్సలు పాల్గొన్నారు.

# తూర్పు జర్నలిస్టుల రెండో సన్నాహక సమావేశం

- పాల్గొన్న 120 మంది పాత్రికేయులు
- పలు తీర్మాణాలకు ఏకగ్రీవ ఆమోదం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ రోజు రోజుకూ పెరుగుతోంది. ఇందులో భాగంగానే వరంగల్ తూర్పు జర్నలిస్టులు శుక్రవారం రెండో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో ఈ ప్రాంతానికే చెందిన సుమారు 120 మంది జర్నలిస్టులు హాజరై తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 1/1/2020 కి పూర్వం నుంచి పనిచేస్తున్న జర్నలిస్ట్ లందరికి సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించారు. అదే విధంగా గత ఐదేళ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి కూడా సభ్యత్వం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే వీరికి ఓటింగ్ లో పాల్గొనే అవకాశం మాత్రం ఉండదన్నారు. వీరిని ముగ్గురు సీనియర్ జర్నలిస్టులు సిఫారస్ చేయాల్సి ఉంటుందన్నారు. ఐదేళ్లుగా ఫీల్డ్ పై తిరిగిన వారికే వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వ కల్పించేలా సమావేశానికి హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మూడో సమావేశాన్ని జనవరి 4 వ తేదీన నిర్వహించడంతోపాటు అదే రోజు హడహాక్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలంటూ తీర్మానం చేశారు. ఇతన సమస్యలపై అదే రోజు చర్చించి సభ్యుల ఆలోచనలకూ అనుగుణంగా వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రతిపాదనను ముందుకు తీసుకుపోనున్నట్లు వెల్లడించారు.



# సమగ్ర సమాచారం సేకరించండి

- నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సర్వే ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకోసం లబ్ధిదారులు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత సమాచారాన్ని సేకరించి ఆప్ ద్వారా నమోదు కోసం 29 వ డివిజన్ గాంధీ బొమ్మ ప్రాంతంలో కొనసాగుతున్న సర్వే తీరును మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బల్దియా పరిధిలో 66 డివిజన్ ల వ్యాప్తంగా కాశిబుగ్గ, ఖాజీపేట సర్కిళ్ల పరిధిలలో సర్వే నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక కోసం సూచించిన ధృవ పత్రాలను సమగ్ర పరిశీలన చేసి సంబంధిత సమాచారాన్ని ఆప్ ద్వారా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆయా డివిజన్ ల వార్డు ఆఫీసర్లు ఆర్పీలు నమోదు చేస్తారన్నారు. ఇందుకోసం వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి వాస్తవ సమాచారం అందజేయాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టీఎంసీ రమేష్, ఆర్ ఐ విజయ్, సీఓ రజిత, ఆర్పీలు షర్మిల, సునీత లక్ష్మి, అరుణ, మంజులతో పాటు స్థానిక నాయకులు ఓరుగంటి పూర్ణ రుద్ర శ్రీను, రఫిక్, బొమ్మ సురేష్, సౌరం బాలకృష్ణ, చంద్రగిరి రమేష్, కొలిపాక పద్మ, మాధవి, రమ పాల్గొన్నారు.

# తిరుపతిలో తెలంగాణ భక్తులకు అసౌకర్యం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తిరుమల తిరుపతి దేవస్థానానికి తెలంగాణ నుంచి వచ్చే భక్తులకు కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొందని, దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏపీ ప్రభుత్వం ఈ విషయంపై చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం రాత్రి మంత్రి సురేఖ తన కుటుంబ సభ్యులతో కలిసి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించి ఏదైనా కోరిక కోరుకుంటే తప్పకుండా నెరవేరుతుందన్న అచంచల విశ్వాసం ఉందన్నారు. నా కూతురు తనకు కొడుకు పుడితే స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తానని మొక్కుకున్నదని గుర్తు చేశారు. కోరిన కోరిక నెరవేరడంతో మొక్కును తీర్చుకునేందుకు కుటుంబమంతా కలిసి స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం విడిపోయాక దేవాలయం మాకు రాకపోయినా శ్రీశైల మల్లికార్జున స్వామి వారిపై మా భక్తి, విశ్వాసాలు మాత్రం అలాగే ఉన్నాయని మంత్రి అన్నారు.

### భక్తులకు ఇబ్బందులు..

తెలంగాణ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం విషయంలో కలుగుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సురేఖ ఆకాంక్షించారు. ఇప్పటికే ఈ దిశగా కమిటీ ఏర్పాటు కావడం, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానాకూలంగా స్పందించడం శుభపరిణామమని మంత్రి అన్నారు. తెలంగాణ నుంచి తిరుపతికి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఏపీ ప్రభుత్వానికి ఆదాయం కూడా పెద్ద మొత్తంలోనే సమాకూరుతుందన్నారు. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తెలంగాణలో ఉన్న దేవాలయాలకు, కళ్యాణ మండపాలకు నిధులు అందేవని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఈ నిధులు రావడం లేదన్నారు. తెలంగాణలో ప్రాచీన దేవాలయాలు చాలా ఉన్నాయన్నారు. అలాగే కళ్యాణ మండపాల అభివృద్ధి లేక కుంటుపడుతున్నాయన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండు కూడా సుభిక్షంగా వర్ధిల్లాలని, మంచి పాడి, పంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, ప్రభుత్వానికి బలాన్ని, ధైర్యాన్ని, ఆర్థికవృద్ధిని కలుగజేసి ముందుకు నడిపించాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు మంత్రి సురేఖ వెల్లడించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com